ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లు.

చెవిలో పువ్వు పెటుకుని ఆశావర్కర్ల నిరసన

కొందుర్గు, సెప్టెంబర్ 28, (ప్రభాతవార్త) : తమ హక్కులను పరిష్కారించాలని కోరుతూ ఆశ వర్కర్లు గురువారం నాడు చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. గురువారం 4వ రోజు ధర్నాలో భాగంగా వినూత్నంగా చెవిలో పువ్వు పెట్టుకొని ధర్నా చేయగా ప్రజలు చర్చించుకుంటూ కన్పించింది. ఆశలకు మద్దతుగా సీపీఐ మండల కార్యదర్శి రాయి కంటి గోపాల్ మాట్లాడుతూ... ఆశ వర్కర్లు శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ప్రభుత్వం ఏ మాత్రం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ ధర్నాలో ఆశ వర్కర్ల సంఘాల మహిళ నాయకులు సుందరమ్మ, యాదమ్మ, సువర్ణ, రమాదేవి మంగ జయమ్మ, అంజలి, తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

జైబోలో గణేశ్ మహారాజ్‌కి జై

-భక్తుల కోలహలం మధ్య నిమజ్జనానికి తరలిన గణనాధులు -భజనలు,యువకుల ఆటపాటలతో వినాయకుల శోభాయాత్ర -గణనాథులను దర్శించున్న ప్రజాప్రతినిధులు, భక్తులు

వికారాబాద్ జిల్లాలో...

కొడంగల్,సెప్టెంబర్ 28ప్రభాతవార్త : సకల విజ్ఞాలను తొలగించే ఏకదంత గణేశ్ మహరాజ్‌కి బైబై అంటు .. నినాదాలతో భక్తజన సందోహం మధ్య గణనాధులు నిమ్మజ్జనానికి తరలివెళ్ళాయి. వినాయక చౌవితిను పురస్కరించుకొని పట్టణంలోని పలు ఆలయాలు,మంటపాల్లో ప్రతిష్టించిన గణనాధులు పది రోజుల పాటు ప్రత్యేక పూజలందుకొని గురువారం సాయంత్రం నిమ్మజ్జనానికి తరలివెళ్ళాయి. స్థానిక వినాయక చౌరస్తా,అంబేద్కర్ చౌరస్తా, లాహోటి కాలనీ,కలాల్ వాడీ,జులైవాడ, ఆర్య నగర్,బాలాజీనగర్, కార్గిల్‌కాలనీ,వడ్డర్‌గల్లీ,కేశవస్వామి ఆలయం,గాంధీనగర్,ఇంద్రనగర్,తదితర ప్రాంతాల్లో ప్రతిష్టించిన గణనాధులకు ప్రత్యేక అలంకరణలతో నిమ్మజ్జనానికి తరలించారు.ఈ సందర్భంగా భజనలతో పాటు యువకులు ఉత్సహంగా ఆటపాటలు, నృత్యాలతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది.ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై గణనాధులను ఊరేగిస్తు నిమ్మజ్జనానికి తరలించారు. నిమజ్జనానికి చివరి రోజు కావడంతో మహిళలు, వివిధ పార్టీల నాయకులు తరలివచ్చి గణనాధులకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు అందజేశారు.పవిత్రంగా భావించే వినాయకుడి లడ్డూ ఎలం పాటల్లో పలువురు పాల్గొని దక్కించుకునేందుకు పోటీపడ్డారు.ఈ సందర్భంగా ప్రత్యేక అలంకరణలతో వివిధ వాహనాలపై వినాయకులను ప్రతిష్టించి నిమజ్జననాకి తరలించారు.కాగా వినాయక చౌవితి ఉత్సవాల ముగింపు రోజు కావడంతో వినాయక మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.వినాయకులను దర్శించుకున్న వారిలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి,ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి,మున్సిపల్ వైస్‌చెర్మేన్ ఉషారాజేందర్,మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్ యాదవ్‌కె.వి.రాజేందర్, దామోదర్‌రెడ్డి,పురిశేఖర్, మధు,బ్రహ్మచారి, బాలరంగాచారి, దేవర్‌కొండ శ్రీనివాస్,శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.కాగ వినాయకుల నిమ్మజ్జనాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా స్థానిక సీఐ రాములు అద్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కొడంగల్‌లో గణనాధులను దర్శించుకున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్‌లో వినాయకులను నిమజ్జనం చేస్తున్న దృశ్యం

శామీర్‌పేట పెద్ద చెరువులో వినాయకులను నిమజ్జనం చేస్తున్న దృశ్యం

వినాయకుల నిమజ్జనం సందర్భంగ చెరువులో నిమజ్జనం చేయటానికి విగ్రహాలతో చేరుకుని పూజలు చేస్తున్న భక్తజనం

మేడ్చల్ జిల్లాలో...

శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి)

సెప్టెంబరు 28, ప్రభాతవార్త : జిల్లాలోని అతిపెద్ద చెరువుగా ఉన్న శామీర్‌పేట పెద్ద చెరువు ప్రాంగణంలో వినాయకుల నిమజ్జన కార్యక్రమం గురువారం ప్రశాంతంగ కొనసాగింది. దీనికి సంబంధించి అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది. ఈ పెద్ద చెరువు నిండి ఉండటంతో పాటు, రాజీవ్‌రహదారికి పక్కనే ఈ పెద్ద చెరువు ఉండటంతో బారికేడ్స్ ఏర్పాటు చేసి ముందుస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగ మేడ్చల్, శామీర్‌పేట, మూడుచింతపల్లి, కీసర, ఘట్‌కేసర్ ఉమ్మడి మండలాల్లోని వివిధ గ్రామపంచాయతీలు, మున్సిపాల్టీలు, మున్సిపల్ కార్పోరేష్ పరిధిలో ఉన్న గుర్తించిన చెరువుల వద్ద అదే విధంగ మల్కాజ్‌గిరి, ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, మేడ్చల్ నియోజకవర్గాల పరిధిలోని చెరువుల వద్ద కూడ వినాయకుల నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి. వినాయకుల నిమజ్జన ఉత్సవాలు ఘనంగ జరిగాయి. జిల్లా వ్యాప్తంగ ఉన్న 17చెరువుల వద్ద వినాయకుల నిమజ్జన ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయటంతో గణేశ్ ఉత్సవాల నిర్వాహకులు, భక్తులు వినాయకులను చెరువుల వద్దకు తీసుకవచ్చి అధికార యంత్రాంగం ఏర్పాటు చేసిన క్రేన్‌ల సహాయంతో వినాయకులను చెరువుల్లో నిమజ్జనం చేశారు. జిల్లా వ్యాప్తంగ చెరువుల వద్ద జిల్లా అధికార యంత్రాంగం నిమజ్జనంకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయటంతో భక్తులు వినాయకులను ఊరేగింపులుగా విచ్చేసి చెరువుల్లో నిమజ్జం చేశారు. చెరువుల వద్ద భారీ బందోబస్తును పోలీసులు ఏర్పాటు చేశారు. నిమజ్జనం సందర్భంగ చెరువుల వద్ద ఫైరింజన్స్‌ను, వైద్య శిబిరాలను, పోలీస్‌పికెటింగ్‌ను ఏర్పాట్లు చేయటం జరిగింది. ప్రధాన రోడ్లు అన్ని కూడ వినాయకుల ఉత్సవ ఊరేగింపులతో గణపతి పప్ప బోలియా..జైబోలో గణేశ్ మారాజ్‌కి జై..బైబై గణేశ్ అంటూ భక్తిపారవశ్యంతో నినాదాలు భక్తులు చేస్తూ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగ నిర్వహించారు. జిల్లా పరిధిలోని వివిధ చెరువుల వద్ద గ్రామపంచాయతీల, మున్సిపాల్టీల,మున్సిపల్ కార్పోరేషన్ల సిబ్బందిని, వివిధ శాఖల అధికారులను,సిబ్బందిని చెరువుల వద్ద విధి నిర్వాహణలో భాగంగ బాధ్యతలు అప్పగించటం జరిగింది. చెరువుల వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండ గజ ఈతగాళ్లను, క్రేన్‌లను, వలంటీర్లను ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగ వినాయక నిమజ్జన కార్యక్రమాలు కన్నుకల పండుగగా ఘనంగ జరిగాయి. ..ఇక అదే విధంగ శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద వినాయకుల నిమజ్జనం కార్యక్రమం గురువారం ప్రశాంతంగ కన్నుల పండుగగా కొనసాగింది. శామీర్‌పేట మండల పరిధిలోని శామీర్‌పేట, అలియాబాద్, వివిధ గ్రామపంచాయతీల కార్యదర్శులు, అధికారులు, సిబ్బంది, తూంకుంట మున్సిపాల్టీ అధికారులు, సిబ్బంది వినాయక నిమజ్జనాల సందర్భంగ విధులు నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొని వినాయకుల నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగ కొనసాగటానికి పనిచేశారు. శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద నిమజ్జనం కోసం మూడు క్రేన్‌లు, ఫైరింజన్ అగ్నిమాపక ధళం, వైద్య శిబిరం, పోలీసు పికెటింగ్ క్యాంపు ఏర్పాటు చేయటం జరిగింది. శామీర్‌పేట పెద్ద చెరువు నిండి ఉండటంతో నిండుకుండలా ఉండటంతో బారికేట్స్ ఏర్పాటు చేసి ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. రాజీవ్‌రహదారికి పక్కనే శామీర్‌పేట పెద్ద చెరువు ఉండటంతో ట్రాఫిక్ సమస్య ఉండకుండ ముందస్తుగా ఏర్పాట్లను శామీర్‌పేట పోలీసులు ఏర్పాట్లు చేయటం జరిగింది. ఈ పెద్ద చెరువు ప్రాంగణం అంత వినాయక విగ్రహాలతో, భక్తులు, ఉత్సవాల నిర్వాహకులతో కిక్కిరిసిపోయింది. చెరువులోపలికి వెళ్లకుండ బారికేట్స్ ఏర్పాటు చేయటంతో పాటు క్రేన్‌ల ద్వారా వినాయకులను నిమజ్జనం చేశారు. చెరువుల వద్ద క్రేన్‌ల గజ ఈతగాళ్లను వలంటీర్లుగా ఏర్పాటు చేయటం కూడ జరిగింది. చెరువు ప్రాంగణాలు అన్ని కూడ వినాయక ఉత్సవ నిమజ్జనం కార్యక్రమాలతో భక్తులతో కిటకిటలాడి కిక్కిరిసి పోయాయి. శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల, వార్డుల నుంచి, అదే విధంగ నగర శివారు ప్రాంతాల నుంచి కూడ భారీ సంఖ్యలోనే శామీర్‌పేట పెద్ద చెరువుకు వినాయక విగ్రహాలను ఊరేగింపులుగ తీసుకవచ్చి పూజలు చేసి ఈ పెద్ద చెరువులో నిమజ్జనం చేయటం జరిగింది.

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణే ఆదర్శం: మంత్రి

-పేదలు గృహలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి -కెఎల్, ఎస్ఎం చెక్కుల పంపిణీ

ఘట్‌కేసర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి, జడ్పీవైర్మన్ శరత్‌చంద్రారెడ్డి

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:

ప్రజల అవసరాలను గుర్తించి సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్‌లోని మేడ్చల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన 51 కళ్యాణలక్ష్మి, 12 షాదీముభారక్ లబ్దిదారులకు మొత్తం 63 చెక్కులను పంపిణీ చేశారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీకి 18, పోచారం మున్సిపాలిటీకి 17, ఘట్‌కేసర్ మండలానికి 28 చొప్పున మంత్రి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డ పెళ్లికి సీఎం కేసీఆర్ రూ. 1,00,116లు ఇస్తున్నారని, ఆసుపత్రిలో ఆడశిశువు జన్మిస్తే రూ.13,000లు, కేసీఆర్ కిట్ అందజేస్తున్నారని, పిల్లల చదువుల కోసం గురుకులాల్లో ఉచిత విద్యను తెలంగాణ ప్రభుత్వం అందస్తుందన్నారు. ఆసరా పథకం కింద వితంతువు, ఒంటరి మహిళలకు ఇస్తున్న పించన్లు రూ.2,016లను నవంబర్‌లో పెంచుతామని ఆయన వెల్లడించారు. నియోజకవర్గంలో గృహలక్ష్మి పథకం కింద 3 వేల ఇళ్లను మంజూరు చేశామని అర్హుల వారు ధరఖాస్తు చేసుకుంటే మరో 3 వేల ఇండ్లు మంజూరు చేసి రూ.3 లక్షల నిధులు ఇస్తున్నామని తెలిపారు. దళితబంధు కింద ఇప్పటికే లబ్దిదారులకు పదిలక్షలు కేటాయించామని, అర్హులన వారికి ఇంకా మంజూరు చేస్తామని పేర్కొన్నారు. మహిళలు రాజకీయాల్లో ముందుకు వచ్చి ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కావడంతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని మంత్రి సూచించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మున్సిపాలిటీల చైర్‌పర్సన్లు ముల్లి పావని జంగయ్యయాదవ్, బోయపల్లి కొండల్‌రెడ్డి, ఘైఎస్ చైర్మన్లు పలుగుల మాధవరెడ్డి, నానావత్ రెడ్డియానాయక్, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, తహశీల్దార్ జి.కృష్ణ, గిర్దావర్ అలేఖ్య, సర్పంచులు ఒరుగంటి వెంకటేశ్‌గౌడ్, కొంతం వెంకటిరెడ్డి, కాలేరు సురేశ్, వొంగూరి శివశంకర్, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు చందుపట్ల వెంకటిరెడ్డి, కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, కడుపొల్ల మల్లేశ్, షేక్‌జహంగీర్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, మెట్టు బాల్‌రెడ్డి, బాలగౌని వెంకటేశ్‌గౌడ్, కోఆప్షన్ అక్రమ్‌అలీ, మాజీ సర్పంచ్ కొమ్మిడి సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, మంకం రవి, కందుల కుమార్, సోసైటీ డైరక్టర్లు చందుపట్ల ధర్మారెడ్డి, గ్యార వెంకటేశ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎన్.రమేశ , ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచులు బొగ్గు నాగార్జున్, ఆకిటి బాల్‌రెడ్డి, వార్డుసభ్యులు బొడిగె శ్రీనివాస్‌గౌడ్, కీసరగుట్ట మాజీ డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, నాయకులు జి.బాలేశ్, పి.సందీప్‌రెడ్డి, బి.హరిశంకర్, ఎ.శంకర్, ఎం.వెంకటేశ్వరరావు, పి.విజయ్‌గౌడ్, పి.మల్లికార్జున్‌రాజు, ఆర్.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ వేడుకలు

మసీదులో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

కడ్తాల్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో బుధవారం రాత్రి మిలాద్ ఉన్ నబీ పర్వదిన భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మండల కేంద్రంలోని మసీద్ అర్షద్‌లో ప్రత్యేక నమాజ్ చేసి రాత్రంతా జాగరణ చేశారు. ప్రపంచంలోని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా మత గురువులు తహదీప్, హఫీజ్, మాషుఫ్‌లు మిలాద్ ఉన్ నబీ పర్వదిన విశిష్టతను వివరించారు. మహ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. మిలాద్ ఉన్ నబీ పండగను పురస్కరించుకుని మసీద్ అర్షద్ కమిటి అధ్యక్షుడు అహ్మద్‌జాని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మసీద్ అర్షద్ కమిటి అధ్యక్షులు అహ్మద్ జాని, మసీద్ ఖుబా కమిటి అధ్యక్షుడు అబ్దుల్ రవూఫ్, ఉపాధ్యక్షుడు మహ్మద్ జావిద్, లాయక్ అలీ, జహంగీర్ అలీ ఇర్షాద్, అబ్దుల్ వాహబ్, అశ్ఫ్,మోహిన్, లతీఫ్, యూసుఫ్, అతీక్, హిమాయత్‌అలీ, గౌస్ పాల్గొన్నారు.

కంఠమహేశ్వరస్వామి ఆలయంలో చోరీకి యత్నం

-దొంగను పట్టించిన గ్రామస్థులు

మాడ్గుల,సెప్టెంబర్28,ప్రభాతవార్త:-మాడ్గుల మండలంలోని అన్నెబోయిన్‌పల్లిలోని కఠమహేశ్వరస్వామి ఆలయంలో బుధవారం రాత్రి గుర్తుతెలియని దొంగలు దొంగతనానికి యత్నింస్తుడగా గ్రామస్తులు పట్టుకున్నట్లు సర్పంచ్ పొల్లెకళయాదయ్యలు తెలిపారు.బుధవారం గ్రామస్తులు వినాయక నిమజ్జన ఉత్సవాలలో ఉండగా ఇద్దరు దొంగలు ఆలయంలో దొంగతనానికి పాటుపడుతుంగా గమనించిన గ్రామస్తులు వారిని పట్టుకునేందుకు ప్రయత్నం చేశారు.ఇద్దరులో ఒక్కరు పరారైనట్లు సర్పంచ్ కళయాదయ్య తెలిపారు.వారు వెంట తెచ్చుకున్న మోటర్ సైకిల్ ఎపి 11 ఎల్9126 గల బండిని దొంగను పోలీస్‌లకు అప్పగించినట్లు సర్పచ్ తెలిపారు.

తాండూర్ సీటు గెలిపించి రేవంత్‌కు కానుకగా అందజేస్తాం

-టీపిసీసీ ప్రధాన కార్యదర్శి ధారసింగ్



సమావేశంలో మాట్లాడుతున్న టీపిసీసీ ప్రధానకార్యదర్శి ధారసింగ్.

పెద్దేయిల్,సెప్టెంబర్28,ప్రభతవార్త ఃి

తాండూర్ కాంగ్రేస్‌పార్టీ అభ్యర్థిని ఎమ్మేల్యేగా గెలిపించి టీపిసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి కానుకగా అందజేస్తామని టీపిసీసీ ప్రధానకార్యదర్శి ధారసింగ్ గురువారం పెద్దేముల్ మండలం కందనేల్లితాండ సమీపంలో పార్టీ ముఖ్యకార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో అన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తాండూర్ కాంగ్రేస్‌పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని అయన ధీమా వ్యక్తం చేశారు.హమీల అమలులో బిఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు.కాంగ్రేస్‌పార్టీ హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందయని అయన గుర్తుచేశారు.తాండూర్ ఎమ్మేల్యే టికేట్ రమేష్ మహారాజ్‌కు లేదంటే కెఎల్ఆర్ ఇవ్వలని అయన డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ ప్రజలకు మాయమాటలతో ఆరచేతిలో వైకుంఠం చూపుతున్నరని కెసిఆర్ ఆటలు ఇక సాగవని అయన హెచ్చరించారు.కాంఫ్రస్‌పార్టీ వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నరని రాష్ట్రంలో రాబోయేది ఇందిరమ్మ రాజ్యమే అని అయన స్పష్టంచేశారు.పార్టీ గెలుపు కొరకు కలసికట్టుగా కృషిచేస్తే అంతిమ విజయం తమదేనని అన్నారు.ఆక్టోబర్ 1వ తేదిన పెద్దేముల్‌లో నిర్వహించే కాంగ్రేస్ పార్టీ సమావేశాన్ని విజయవంతం చేయాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోపాల్,వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్,బిసి సెల్ అధ్యక్షులు బుద్దరం వెంకటయ్య,ఏ బ్లాక్ అధ్యక్షులు లోంక నర్సిములు,మైనార్టీ కన్వీనర్ ఎండి రీయాజ్,సీపియర్ నాయకులు న్యాయవాది ఎల్లరెడ్డి,కోయిర్ రవి,ఎంపిటీసి శంకర్,ఆనందచారి,శివరాం,బాబుసింగ్,రాంనాయక్,డా,,రమేష్,పాల్గోన్నారు.

చేపల పెంపకంతో మత్స్యకారులు ఉపాధి పొందాలి

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని నాడెంచెరువు, తాళ్లకుంటలో ప్రజాప్రతినిధులు చేపపిల్లలను వదిలారు. మేడ్చల్ జిల్లా మత్స్యశాఖ అధికారులు 47,400 చేపపిల్లలను సరఫరా చేయగా మత్స్యవ్యాపారి శ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో చెరువులో వేశారు. వెంకటాపూర్ సర్పంచ్ నిరుడి గీతా శ్రీనివాస్, ఎంపిటిసి నిరుడి రామారావు, ఉపసర్పంచ్ కట్ట సత్యనారాయణగౌడ్‌లతో కలిసి మత్స్యకారులతో కలిసి నాడెంచెరువు, తాళ్లకుంట చెరువులలో చేపపిల్లలను వేశారు. మత్స్యసంపదను పెంచి మత్స్యకారులకు ఉపాధి కల్పనను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను ఇస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మత్స్యకార పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నిరుడి లింగం, ఉపాధ్యక్షులు కృష్ణ, కోశాధికారి నర్సింహ్మ, సలహాదారులు సహదేవ్, సభ్యులు భాస్కర్, బాలయ్య, బాల్‌రాజ్, ప్రభాకర్, నందు, రాము, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించే దాకా సమ్మె తప్పదు

-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్సచంద్రయ్య

సమ్మేలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు

కొడంగల్,సెప్టెంబర్ 28ప్రభాతవార్త

బాలికా శిశు సంరక్షణ పథకం(ఐసీడీఎస్) పరిధిలో కొనసాగుతున్న అంగన్‌వాడీ టీచర్లు,హెల్పర్లలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే దాకా సమ్మె తప్పదని సీఐటీయూ జిల్లా ఉపాద్యక్షులు బుస్స చంద్రయ్య అన్నారు.గురువారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం సమీపంలో అంగన్‌వాడీ టీచర్లు,హెల్పర్లతో పాటు మధ్యాహ్నాభోజన కార్మికులు చేపట్టిన సమ్మేలోపాల్గొని మాట్లాడారు.అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనంగా రూ.26వేలు అందిస్తు ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.అలాగే రిటైర్మేంట్ బెనిఫిట్స్ రూ.10లక్షలు, హెల్పర్లకు రూ.5లక్షలు అందించాలన్నారు.మినీ అంగన్‌వాడీలను మేన్ అంగన్‌వాడీ కేంద్రాలుగా గుర్తించేలా జీఓ జారీ చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనంగా అందిస్తు బీఎల్ఓ డూ ్యటీలను రద్దు చేయాలన్నారు.అలాగే మధ్యాహ్న భోజన కార్మికులకు జీఓ నెంబర్ 8 ప్రకారం వేతనంతో పాటు ఏరియర్స్ చెల్లించాలని,పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కొడంగల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు సెక్రెటరీ కె.నవనీత, శివలీలా, జయమ్మ, వెంకటమ్మ, వినోద, రత్నాభాయి, కిష్టమ్మ, రాములమ్మ, సావిత్రి,అనందమ్మలతో పాటు మధ్యాహ్న భోజన కార్మికులు లక్ష్మీ, పద్మమ్మ,సత ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ పాలన ఆరిపోయే దీపం

-గడప గడపకు కాంగ్రెస్ ప్రచారంలో వీర్లపల్లి శంకర్

నందిగామ సెప్టెంబర్28,ప్రభాతవార్త :

దళితుని ముఖ్యమంత్రి చేసి కాపలా కుక్కలా పడి ఉంటానని ఎన్నికల సమయంలో ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి తీరా గెలిచాక ఇచ్చిన హామీలను తుంగలో తోక్కిన కెసిఆర్ సర్కార్ ఆరిపోయే దీపం అని టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు.నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో మాజీ సర్పంచ్ కావలి కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన గడప గడపకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాల ప్రచార కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పథకాలను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిధులు,నియమాకాలు కోసం పోరాటాలు చేసి తెలంగాణ సాధించుకుంటే నియంతలా వ్యవహరిస్తూ రాష్ట్రాన్ని దోచుకొని దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం ఆరు గ్యారంటీల పథకం అమలు చేయడం జరిగిందన్నారు.తెలంగాణలో మహిళలకు మహాలక్ష్మి పథకం,రైతులకు,కౌలుదారులకు,కూలీలకు ఉపయోగపడే విధంగా పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు.సోనియా గాంధీ డిక్లరేషన్ చేసిన ఆరు పథకాలతో బడుగు,బలహీన వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని, ఈ పథకాల ద్వారా తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు.

నర్సప్పగూడలో గడప గడపకు కాంగ్రెస్ సమావేశంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం రైతు బరోసా, రైతులకు ,కౌలు రైతులకు ప్రతినెల రూ.15వేలు,పంట పెట్టుబడి,కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు సాయం అందిస్తామని తెలిపారు.ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి రూ.5లక్షల సాయం,విద్యార్థులకు రూ.5లక్షల విద్యా బరోసా,ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్‌లు రూ.4వేలు చొప్పున పెన్షన్ ,రూ.10 లక్షలు వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా పథకాలను అమలు చేసి అండగా కాంగ్రెస్ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,గ్రామ మహిళలు ,తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నివాసంలో వైభవంగా యాగశాల పూజలు

-21 మంది రుత్వికుల మంత్రోచ్చరణలతో మహాలక్ష్మీ గణపతి పూజ

-హాజరైన మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి,ఎంపిపి,మున్సిపల్ చైర్మన్

యాగశాల పూజల్లో పాల్గొన్న రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి దంపతులు

కొడంగల్,సెప్టెంబర్ 28ప్రభాతవార్త : కొడంగల్ పట్టణంలోని టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి నివాసంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న చండీహోమం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.మూడు రోజుల పాటు నిర్వహించే చండీహోమంలో భాగంగా గురువారం రెండవరోజు రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 21 మంది రుత్వికుల వేద మంత్రోచ్చరణల మద్య యాగశాలపూజ,మహాలక్ష్మీ గణపతి పూజ,సత్యనారాయణపూజలను మధ్యాహ్నం 2గంటల వరకు శాస్త్రోక్తంగా నిర్వహించారు.రుత్వికులు కిట్టుస్వామి,లోకూర్తి జయతీర్థచారీ,లక్ష్మీనారాయణజ్యోషి,రాఘవేంద్రశాస్త్రి,కేదర్‌శాస్త్రి,కొట్రికె ప్రకాష్‌శర్మ,శేషాల శాస్త్రి,సభాపతి ప్రకాష్‌ల అద్వర్యంలో 8గంటల పాటు నిరంతరం రుత్వికుల వేదమంత్రోచ్చరణలతో ఏకధాటిగా పూజలు కొనసాగాయి.కాగా శుక్రవారం చండీహోమం కార్యక్రమం సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హాజరుకానుండడంతో ప్రత్యేక యాగశాలల ఏర్పాట్లు చేశారు.కాగా చండీహోమం పూజలకు మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, కొడంగల్ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,మున్సిపల్ చెర్మన్ జగదీశ్వర్‌రెడ్డి,మద్దూర్ జడ్పీటీసీ రఘుపతిరెడ్డి,మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణరెడ్డిలతో పాటు నియోజకవర్గంలోని కొడంగల్,బొంర

ఘనంగా మిలాద్ ఉన్ నబీ

-మొహ్మద్ ప్రవక్త జన్మదిన ర్యాలీ

-వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్‌లో మిలాద్ ఉన్ నబీ ర్యాలిలో పాల్గొన్న ముస్లీం సోదరులు

కొడంగల్,సెప్టెంబర్ 28ప్రభాతవార్త

మిలాద్ ఉన్ నబీ(మొహ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం)ను పురస్కరించుకొని ముస్లీం సోదరులు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.గురువారం కొడంగల్ పట్టణంలోని జామే మసీదు నుంచి నినాదాలతో అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి,ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,మున్సిపల్ చెర్మెన్ జగదీశ్వర్‌రెడ్డిలు వేర్వేరుగా ర్యాలీలో పాల్గొని ముస్లీం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు మొహ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతి,సౌభ్రాతృత్వాలను సోదరభావాన్ని బోధించారని ఆయన చూపిన సన్మార్గంలో పయనిస్తు ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోసం ప్రార్థించాలన్నారు.మొహ్మద్ ప్రవక్త జీవితాన్ని సూర్తిగా తీసుకొని సన్మార్గంలో నడుస్తు వారి బోదనలను సార్థకం చేయాలని ఆకాంక్షించారు.అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ముస్లీం మతపెద్దలు మన్నాన్ రహబార్,మక్కా మసీదు ఇమామ్ అబ్దుల్‌కరీం,ఎస్ఎం.గౌసన్,ఎస్బీ.గుల్షన్,ఎండీ.షాకీర్ తదితరులు మాట్లాడుతు మొహ్మద్ ప్రవక్త జీవిత విశేషాలను వివరించారు.మొహ్మద్ ప్రవక్త చరిత్రలో సున్ని ముస్లీంలతో మొదటి ఉత్సవాలు 12వ శతాబ్దం సిరియాలో నూరోద్దిన్ అద్వర్యంలో జరిగినట్లు పేర్కొన్నారు.మీలాద్ ఉన్ నబీని పురస్కరించుకొని 12 రోజుల పాటు మసీదుల్లో మొహ్మద్ ప్రవక్త ప్రాశస్త్యాన్ని,జీవిథగాథ,జీవనశైలిని వివరించారు.అంతకుముందు మైనార్టీ నాయకుడు ఎస్ఎం.గైసన్ అద్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేపట్టారు.అనంతరం పోలీసుస్టేషన్ సమీపంలోని మహిబుసుబాని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అంతకుముందు ఎమ్మెల్యేను ముస్లీం సోదరులు ఘనంగా సనా్మనించారు.కార్యక్రమంలో ముస్లీం సోదరులు,మైనార్టీ నాయకులు,టీఆర్ఎస్ నాయకులు మధుసుదన్‌యాదవ్,ఎకే.యుసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లే రావయ్యా బొజ్జ గణపయ్య

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:

ఇబ్రహీంపట్నం మండల పరిధిలోరి కర్ణంగూడ గామంలో శ్రీ అంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుని లడ్డూ ప్రసాదాన్ని అదే గ్రామానికి చెందిన యంపల్ల వినయ్ రెడ్డి రూ.లక్ష ఇరవైరెండువేలకు కైవసం చేసుకున్నారు.కార్యక్రమంలో భజన మండలి చైర్మెన్ యంపళ్ల మైపాల్,నల్లబోలు శ్రీనివాస్ రెడ్డి,యంపళ్ల పరశురాం తదితరులున్నారు.

భాగ్యనగర్ కాలని ఆధ్వర్యంలో...

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని భాగ్యనగర్ కాలని వెల్ఫేర్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని నిమజ్జన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం ఎసిపి కె.ఎస్.రావు,సిఐ రామకృష్ణలు పాల్గొన్నారు.కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వర్కాల పరమేష్,కమల్‌నాథ్ రెడ్డి, బొబ్బిలి ప్రవీణ్,కొంగర సత్తిరెడ్డి,జనిగె పాండు తదితరులున్నారు

ఔషధరంగంలో అవకాశాలు వినియోగించుకోవాలి

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:

ఔషధ రంగంలో వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని న్యూహైట్ ఫార్మా టెక్నాలజీ ఎండీ డాక్టర్ వి.వెంకటేశ్వర్లు అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో జరిగిన ప్రపంచ ఫార్మాసిస్ట్ దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏయూ ఫార్మసీ విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 'ఫార్మసిస్ట్ స్ట్రెంగైనింగ్ హెల్త్ స్ట్రెంగ్థ్స్' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. డాక్టర్ వెంకటేశ్వర్లు సదస్సులో మాట్లాడుతూ ఫార్మసిస్టుల ప్రాధాన్యత, ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏయూ రిజిస్ట్రార్ డాక్టర్ బాలాజీ ఉట్ల, ఫార్మా డీన్ డాక్టర్ వసుధభక్షిలు మాట్లాడుతూ విద్యార్థులకు ఉపన్యాసం, కాంపిటీషన్, ఎన్ఎన్ఎన్ బ్లెడ్ గ్రూప్ డిటక్షన్ శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. సదస్సులో భాగంగా ఉపన్యాస పోటీలు నిర్వహించగా ఉత్తమ ఉపన్యాసం చేసిన సబియ, అశితలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా 350 మంది విద్యార్థులు బ్లెడ్ గ్రూపు డిటక్షన్ శిబిరంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఫార్మసీ అధ్యాపకురాలు సదస్సు కన్వీనర్ కె.రమాదేవి, కో-కన్వీనర్ ఎన్.స్వప్న, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త పి.నవీన్, బి.రాయుడు, డి.సంతోషిప్రియ, అధ్యాపకులు పాల్గొన్నారు.

హరినాథ్‌రెడ్డి వర్ధంతి..నాయకులు నివాళులు

చౌదరిగూడలో హరినాథ్‌రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:

యువతను క్రీడా, రాజకీయ రంగాల్లో హరినాథ్‌రెడ్డి ప్రోత్సహించారని మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ సింగారం చౌరస్తాలో గురువారం చలనచిత్ర అభివృద్ధి సంస్థ (ఎఫ్‌డిసీ) మాజీ డైరక్టర్ స్వర్గీయ మన్నెం హరినాథ్‌రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విగ్రహానికి, చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పూలదండలు వేసి నివాళులు అర్పించి ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి పి.భాస్కర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వి.సత్తయ్యగౌడ్, వార్డుసభ్యులు ఆర్.బోజిరెడ్డి, ఎం.సుధాకర్, నియోజకవర్గ ఓబీసీ సెల్ అధ్యక్షులు బి.నాగేశ్‌గౌడ్, ఎస్‌టీ సెల్ అధ్యక్షులు ఎన్.సురేశ్‌నాయక్, మండల బిసి సెల్ అధ్యక్షులు ఎం.రమేశ్, నాయకులు బి.దావిద్‌రెడ్డి, పి.రాజశేఖర్‌రెడ్డి, బి.జంగయ్య, శ్రావణ్‌నాయక్, వెంకటేశ్‌యాదవ్, దేవుసింగ్‌నాయక్, గౌతమ్‌నాయక్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సార్‌నగర్‌లో వాడవాడల వినాయకుడి శోభాయాత్ర..

సంజీవరెడ్డినగర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త : ఎస్సార్‌నగర్ ఉమేష్ చంద్ర స్టాచ్ వద్ద వినాయకుడి నిమజ్జనోత్సవం సందర్భంగా శోభాయాత్రకు వస్తున్నటువంటి భక్తులకు అన్నదానం కొరకు ఏర్పాటు చేసిన మండపంలో నిర్వాహకులు భవాని షబ్బర్ ఎస్సార్‌నగర్ సీనియర్ సిటీజన్ కౌన్సిల్ సభ్యులను ఆహ్వానించి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజన్ కౌన్సిల్ సభ్యులు సహదేవ్‌గౌడ్, మాణిక్‌రావు, అరవింద్‌గౌడ్, లింగమయ్య, మాధవరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమీకరించిన నిధులు అవసరాలకు ఉపయోగం

శామీర్‌పేట సెప్టెంబర్28,ప్రభాతవార్త : టెక్నాలజీ సొల్యూషన్స్ కంపెనీ వరానియం క్లౌడ్ లిమిటెడ్ రైట్స్ ఇష్యూ ద్వారా రూ.49.46 కోట్లు సమీకరించాలని యోచిస్తోంది.కంపెనీ రైట్స్ ఇష్యూ సెప్టెంబర్ 28న ప్రారంభం కానుంది దీని ధర ఒక్కో షేరుకు రూ.123గా ఉంది.ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులను వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు తీర్చడానికి కంపెనీ విస్తరణ ప్రణాళికలకు నిధులు సమకూర్చడానికి ,సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలు ఉపయోగిస్తారు.రైట్స్ ఇష్యూ అక్టోబర్4న ముగిస్తున్నట్లు తెలిపింది.

సజావుగా వినాయక నిమజ్జనం: సీపీ చౌహాన్

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:

గణేశ్ నిమజ్జనం సజావుగా సాగేలా అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకునా ్నమని రాచకొండ సీపీ డిఎస్.చౌహాన్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని లక్ష్మినారాయణచెరువు (మినిట్యాంక్‌బండ్)పై జరుగుతున్న గణేశ్ నిమజ్జన కార్యక్రమాన్ని ఆయన గురువారం రాత్రి పరిశీలించారు. ఈసందర్భంగా చెరువు కట్టపై చేసిన ఏర్పాట్లను ఆయన చూసి అధికారులతో మాట్లాడారు. వినాయక నిమజ్జన సమయంలో ఏలాంటి ప్రాణనష్టం జరుగకుండా ఈసారి పూర్తిగా 3 ఆటోమేటిక్ క్రేన్ యంత్రాలను చెరువుకట్టపై ఏర్పాటు చేశామని సీపీ తెలిపారు. నిమజ్జనం జరిగే మార్గాలలో సామాన్య ప్రజలకు, వాహనదారులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ పోలీస్ విభాగం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, విద్యుత్, పంచాయతీరాజ్ ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ భక్తులకు ఏలాంటి ఇబ్బందులు రాకుండా నిమజ్జనం చేయడానికి ఏర్పాట్లు చేశామని తెలిపారు. టిఎస్ఎస్పీడీసిఎల్ డిఈ భాస్కర్‌రావు, ఏడిఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఇ సతీష్‌కుమార్, సిబ్బంది నిమజ్జన కార్యక్రమానికి అవసరమైన లైటింగ్ ఏర్పాట్లు చేసి పర్యవేక్షిస్తున్నారు. సీపీ వెంట మల్కాజ్‌గిరి డివిజన్ పోలీసులు, ట్రాఫిక్ అధికారులు ఉన్నారు. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డి, ఎస్ఐ శేఖర్, ఎదులాబాద్ కాలేరు సర్పంచ్ సురేశ్, ఉపసర్పంచ్ ఉప్పు లింగేశ్వరరావు, సహకార సంఘం డైరక్టర్ ధర్మారెడ్డి, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, వార్డు సభ్యులు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు. ఉప్పల్, పీర్జాదీగూడ, బోడుప్పల్, చిలుకానగర్, నాచారం, మేడిపల్లి, ఘట్‌కేసర్ తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో గత 11 రోజులుగా పూజలందుకున్న గణనాథులను భారీ ఊరేగింపులతో ఇక్కడికి తరలించి చెరువులో నిమజ్జనం చేసి వీడ్కోలు పలికారు.

ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో వినాయక నిమజ్జన కార్యక్రమంలో మాట్లాడుతున్న రాచకొండ సీపీ డిఎస్.చౌహాన్

సిసి కెమెరాల ఆధారంగా నిందితుల గుర్తింపు ..రిమాండ్

.శామీర్‌పేట పోలీసులకు రివార్డును అందజేసిన పేట్‌బషీరాబాద్ ఎసిపి సిహెచ్ రఘునందన్‌రావు దృశ్యం

- మహిళ నడుచుకుంటూ వెళ్తుండగా బంగారు పుస్తెలతాడు చోరీకి యత్నం

-జగ్గంగూడ చేరువలో బైక్‌పై నిందితులు వచ్చి పారిపోగా పట్టుకున్న వైనం

-పోలీసు సిబ్బందికి రివార్డుల ప్రధానం అభినందించిన డిసిపి, ఎసిపి

శామీర్‌పేట, సెప్టెంబరు 28, ప్రభాతవార్త

జగ్గంగూడ సమీపంలో రోడ్డున ఓ మహిళ తోటి మహిళలతో కూలి పనికోసం నడుచుకుంటూ వెళ్తుండగ ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌పై వచ్చి ఆ మహిళ మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడును చోరీ చేసే యత్నం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆమె పుస్తెలతాడును గట్టిగ పట్టుకుని కేకలు వేయటంతో ఆ దుండగులు అక్కడి నుంచి పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. దీంతో బాధితురాలు ఫిర్యాదు మేరకు శామీర్‌పేట పోలీసులు రంగంలోకి దిగారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని జగ్గంగూడ గ్రామానికి చెందిన మహిళ తోటి మహిళలతో కలిసి కూలీ పని కొరకు జగ్గంగూడ వైపున నుంచి లాల్‌గడిమలకపేట్ గ్రామం వైపునకు బయలు దేరారు. అయితే బైక్‌పై గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి నడుచుకుంటూ వెళ్తున్న మహిళను ఆపి ఈ రోడ్డు మేడ్చల్ వైపునకు వెళ్తుందా అంటూ అడగటం, అంతలోనే ఆ మహిళ చెబుతుండగ ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడును లాక్కెళ్లటానికి గుర్తు తెలియని వ్యక్తులు ప్రయత్నించగ ఆ వెంటనే ఆ మహిళ పుస్తెలతాడు గట్టిగ పట్టుకుని కేకలు వేయటంతో బైక్‌పై వచ్చిన దుండగులు పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. అయితే బాధిత మహిళ ఫిర్యాదు మేరకు శామీర్‌పేట పోలీసులు రంగంలోకి దిగారు. సిసి కెమెరాలు పరిశీలించి ఆ దుండగులను పట్టుకోవటానికి అన్వేషణ గాలింపు చర్యలు చేపట్టారు. ఈ విషయంలో శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును చేపట్టారు. దీనిలో భాగంగ డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ సిహెచ్ రాజు ఆధ్వర్యంలో ఎస్ఐ మునీందర్, కానిస్టేబుల్ మహేశ్, హెచ్‌జిఒ సుబ్బారెడ్డిలు టీమ్‌గ ఏర్పడి సిసి కెమెరాల సహాయం,ఆధారాలతో అట్టి గుర్తుతెలియని వ్యక్తుల జాడను చేధించారు. ఈ నెల 27వ తేదీన వారిని అదుపులోకి తీసుకుని విచారించగ వారు చేసిన నేరాన్ని అంగీకరించటంతో రాజన్న-సిరిసిల్ల జిల్లాకు చెందిన మమ్మద్ ఫారుఖ్(25), ఒర్సు ప్రశాంత్(25), జలపతి రాజేశ్ (26)లు అనే నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు శామీర్‌పేట పోలీసులు తెలిపారు. నేరస్తులను పట్టుకున్న విధానంలో పోలీసులు చాకచక్యంగ వ్యవరించిన తీరును స్టేషన్‌హౌజ్ ఆఫీసర్ (సిఐ) ఎం.నిరంజన్‌రెడ్డి,డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ సిహెచ్ రాజు, ఎస్ఐ మునీందర్,కానిస్టేబుల్ మహేశ్, హెచ్‌జిఒ సుబ్బారెడ్డిలను మేడ్చల్ జోన్ డిసిపి డాక్టర్ పి.శబరీష్, పేట్‌బషీరాబాద్ ఎసిపి సిహెచ్ రఘునందన్‌రావులు వారిని అభినందించి సిబ్బందికి క్యాష్ రివార్డును అందజేశారు.

దీనబంధుకాలనీ గణపతిని దర్శించుకున్న కొరదాల నరేష్

మూసాపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి కూకట్‌పల్లి డివిజన్‌లోని దీనబంధుకాలనీ స్థానిక బిజెపి నాయకుల, బస్తి పెద్దల ఆహ్ ్వనం మేరకు 6వ రోడ్‌లోని గణపతిని శేరిలింగంపల్లి బిజెపి నాయకులు డాక్టర్ కొరడాల నరేష్ సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిమజ్జనం చివరి రోజున స్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉన్నదని దేవుడు బస్తి ప్రజలను నిత్యం ఆరోగ్యంతో సిరి సంపదలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దీనబంధుకాలనీ బస్తి అధ్యక్షులు మహేందర్ నాయక్, జనరల్ సెక్రటరీ గడ్డం కృష్ణ, ఎల్లం నాయుడు, యల్లమ్మబండ నాయకులు బాబు అనిల్‌రెడ్డి శ్రీనాథు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

వినాయకునికి ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ రోజాదేవి

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద గురువారం కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ రంగారావు, అధ్యక్షుడు సంజీవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, నాయినేని చంద్రకాంత్‌రావు, భక్తులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

హృదయాలను పులకరింపుజేసిన అక్కినేని శతగీతావళి

రవీంద్రభారతి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ, సీల్‌వెల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, పద్మవిభూషణ్ డా. అక్కినేని నాగేశ్వరరావు శతజయంతిని పురస్కరించుకొని ప్రముఖ గాయని ఆమని నేతృత్వంలో వర్ధమాన గాయకులు సీల్‌వెల్ సినీసుస్వరాలు-42 శీర్షికన 12గంటలపాటు నిర్విరామంగా ఎఎన్ఆర్ నటించిన సినిమాల్లోని ఆణిముత్యాల్లాంటి శత గీతాలను సుమధురం వీనుల విందుగా ఆలపించి ప్రేక్షకుల హృదయాలను పులకరింపజేసి సినీసంగీత లోకంలో విహరింపజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా విశిష్టఅతిథులు రాంకి, కుసుమభోగరాజు, ఆమని, రవీంద్రనాథ్ తదితరులతో కలిసి ఆంధ్రప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల నుండి విచ్చేసిన గాయకులను అక్కినేని సంగీత పురస్కారంతో సత్కరించి గానకౌముది బిరుదును, నగర గాయకులు సుభాష్, శ్రీనివాస్,మల్లికార్జునరావు, రమేష్, సీతారామయ్య, కళ్యాణి, మంజుల, సుగుణసుందరి, రాజకుమార్, శ్రీదేవి, రోహిణి, వెంకటేశ్వరరావు తదితరులకు ఎఎన్ఆర్ సంగీత పురస్కారాలను ప్రదానంచేసి క్రమశిక్షణకు, నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తూ విభిన్నమైన పాత్రల్లో అద్భుతంగా నటించిన పద్మవిభూషణ్ డా. అక్కినేని నాగేశ్వరరావును తలచుకొంటూ ఆయన పేరున గాయకులు పురస్కారాలందించడం ఎంతో ఔచిత్యమని నిర్వాహకులు సీల్‌వెల్ సీఈఒ బండారు సుబ్బారావు, శృతిలయ కార్యదర్శి ఆమనిల కళాసేవలను కొనియాడారు.

ఐఎంసిసి జాతీయ అధ్యక్షుడిగా పోకల కిరణ్

సైఫాబాద్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త: దండోరా ఉద్యమంలో గత 24 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న పోకల కిరణ్ ఇండియా మాదిగ అండ్ చమార్స్ కౌన్సిల్ (ఐఎంసిసి) జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఇటీవల తమిళనాడు రాష్ట్రంలోని ఈరోడు జిల్లా సత్యమంగళంలో జరిగిన అన్ని రాష్ట్రాల జాతీయ స్థాయి ప్రతినిధుల కౌన్సిల్ సమావేశంలో కిరణ్‌ను జాతీయ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగిందని కౌన్సిల్ సభ్యుడు గురువారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాదిగ దండోరా ఉద్యమంలో స్వార్థం ఏరుగని కిరణ్ జాతి ఆత్మగౌరవం కోసం ఆనేక అవమానాలకు గురై, పోలీసుల లాఠీ దెబ్బలు తిని జైలు జీవితాన్ని గడిపారని, ఆర్థిక ఇబ్బందులతో ఆనార్యోగానికి గురైనప్పటికి మాదిగ జాతి ప్రయోజనాల కోసం దక్షిణ, ఉత్తర భారతదేశంలో ఎంతో కృషి చేశారని కౌన్సిల్ సభ్యుడు తెలిపారు.

గణేష్ నామస్మరణలతో దద్దరిల్లిస బహీర్‌బాగ్

సైఫాబాద్, సెప్టెంబరు 28ప్రభాతవార్త: గణేష్ నామస్మరణలతో గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు బహీర్‌బాగ్, లిబర్టి తదితర ప్రాంతాలు దద్దరిల్లాయి. నగరం, శివారు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని తిలకించేందుకు బహీర్‌బాగ్ మీదగా తరలివెళ్ళారు. జై గణేషా, జైజై గణేషా నినాదాలు మారుమ్రోగాయి. మూడు అడుగుల ఎత్తు వినాయకుడి నుంచి 30 అడుగులపైన ఉన్న వినాయకుడిని మండపాల్లో భక్తులు ఊరేగించుకుంటూ భక్తి గీతాలతో, డ్యాన్సులతో వినాయక సాగర్‌వైపుకు తరలివెళ్ళారు. రకరాల రంగులతో, వివిధ అకృతుల్లో ఉన్న గణేష్‌లు భక్తులను ఎంతో అకట్టుకున్నాయి. రోడ్డుకు ఇరువైపుల భక్తులు నిలబడి వినాయకుడి మండపాలను దర్శించుకున్నారు. కాగా సాయంత్రం కొద్ది సేపు వాన కురవడంతో భక్తులు తడిసి ముద్దయినారు.

టికెట్లు రాకుండా మంత్రి కేటీఆర్ అడ్డుకుంటున్నారు

పిడమర్తి రవి

తార్నాక, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త : తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఎంతో మంది ఉద్యమకారులకు టిఎకెట్లు రాకుండా మంత్రి కేటీఆర్ అడ్డుకుంటున్నారని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డా.పిడమర్తి రవి ఆరోపించారు. బీఎస్ఎఫ్ 17వ వార్షికోత్సవ వేడుకలను బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ ఆధ్వర్యంలో ఒ.యూ ఆర్ట్స్‌కాలేజ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పిడమర్తి రవి జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ రాష్ట్రాన్ని సాధించింది ఒ.యూతో పాటు ఆయా యూనివర్సీటీల విద్యార్థులన్నారు.అయితే పదవులు ఎలాంటి ఉద్యమాల్లో లేని వారు అనుభవిస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌కు ఐక్య, గుగుల్ కంపెనీలు వస్తే నిరుద్యోగ సమస్య తీరదని ప్రభుత్వ శాఖల్లో ఉండే ఖాలీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ ప్రకటించాలని కోరారు. విద్యా వ్యతిరేక బీఆర్ఎస్‌ను గద్దెదింపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం గ్రూప్1,గ్రూప్ 2 పరీక్షలు రద్దు చేసి విద్యార్థుల భవిష్యత్‌తో ఆడుకుం టుందన్నారు. విద్యార్థుల పక్షనా పోరాడుతున్నది బీఎస్ఎఫ్ అన్నారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ నాయకులు సదన్, పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపల్ వెంకట్, గ్రేటర్ అధ్యక్షులు మొగిలిద్ద ప్రసాద్, బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గాదే వెంకట్, ఓయూ అధ్యక్షులు జోగు నరేందర్, దర్శనం జాన్, మంగళపల్లి ప్రవీన్,చెవుల కిషన్, బాలస్వామి, పాల్గొన్నారు.

ముగిసిన ఎమ్మెల్యే మాధవరం పాదయాత్ర

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ సహకారంతో కోట్లాది రూపాయల నిధులతో కూకట్‌పల్లి ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో 45 రోజులుగా పాదయాత్ర నిర్వహించిన ఆయన కెపిహెచ్ బిడివిజన్‌లోని స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని పాదయాత్రను గురువారం ముగించారు.అనంతరం కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహిస్తూ మాట్లాడారు. కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా మార్చేందుకు సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లు ఎంతో సహకరించారని నేడు సమస్యలు లేని నియోజకవర్గంగా కూకట్‌పల్లి నిలవబోతోందని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. వర్షాలను సైతం తట్టుకునేటట్లు భూగర్భ డ్రైనేజీ నిర్మాణాలు ఎక్కడికక్కడ సీసీ రోడ్లు, 24 గంటలు విద్యుత్ అలాగే తాగునీరుకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడం వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంలో సఫలీకృతమయ్యామని అన్నారు. ఈ సందర్భంగా కెపిహెచ్‌బి కాలనీలోని మహిళా, చిల్డ్రన్ పార్క్‌లను ఏర్పాటు చేసిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పారు. దాదాపు 122 కోట్ల రూపాయలతో నాలా, రిటర్నింగ్ వాల్ కోసం శంకుస్థాపనచేశామని తెలిపారు. పాదయాత్రలో ప్రజలు తెలిపిన సమస్యలను అన్ని పరిష్కరిస్తామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ డబల్ బెడ్ రూమ్‌లు వచ్చేలా కృషి చేస్తామని ఇప్పటికే చాలామందికి నిష్పక్షపాతంగా అందిచామని గుర్తు చేశారు. బిజెపి కాంగ్రెస్ పాలిస్తున్న ఏ రాష్ట్రంలో అయినా డబుల్ బెడ్ రూమ్‌లు అలాగే తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలు ఇస్తున్నారా అని ప్రశ్నించారు.ఇంటింటికి నీళ్లు వస్తుంటే ప్రజలు మంగళహారతులు పడుతున్నారని తెలిపారు. ఎంపిగా గెలిచిన రేవంత్‌రెడ్డి ఏనాడు కూడా నియోజకవర్గంకి రాలేదని, ప్రజా సమస్యలు తెలుసుకోలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు అసత్య ఆరోపణలు తప్ప ప్రజలకోసం ఆలోచించరని, కూకట్‌పల్లి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి సీఎం కెసిఆర్‌ను ఆశీర్వదించండని పిలుపునిచ్చారు.

వలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఆదర్శ లారీ ఓనర్స్‌గణేష్ మండపంలో

111 కిలోల లడ్డూ బహూకరణ

కంటోన్మెంట్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త: సికింద్రాబాద్ వైఎంసీఏ సమీపంలోని సిద్ధివినాయక దేవాలయం వద్ద ఆదర్స్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో రూ. 200 టోకెన్ తీ

అవినీతిరహిత పాలన బిజెపితోనే సాధ్యం

లచ్చంపట గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న శ్రీవర్ధన్‌రెడ్డి

జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 28,(ప్రభాతవార్త):

దేశంలో అవినీతిరహిత పాలన బీజెపితో సాధ్యమవుతుందని ఆ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. అక్టోబర్ 1న మహాబూబ్‌నగర్ జిల్లాకు ప్రధాని మోది హాజరవుతున్న సందర్భంగా గురువారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లచ్చంపేట గ్రామంలో ప్రజలు సభకు హజరు కావాలని ఆహ్వాన పత్రాలను అందజజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాబూబ్‌నగర్‌లో నిర్వహించే పాలమురు ప్రజా గర్జన సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగ అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన పెర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును ఎండగట్టేందుకే బీజెపి సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజెపి మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య, నాయకులు శేఖర్, అంజయ్య, శ్రీనివాస్, మల్లేష్, సురేష్, శివకుమార్, నవీన్, బీమయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 28,(ప్రభాతవార్త):

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఫిర్జాపూర్ గ్రామానికి శుక్రవారం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ రానున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో అంతర్గత మురుగు కాలువల ఏర్పాటు, సిసి రోడ్డు పనులకు శంఖుస్థాపన చేయనున్నట్లు ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఆర్థిక సహాయం అందజేత

ఆర్థక సహాయాన్ని అందజేస్తున్న చలివేంద్రంపల్లి రాజు

జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 28,(ప్రభాతవార్త):

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని రావిర్యాల గ్రామానికి చెందిన బాలకిష్టయ్య గురువారం అకస్మత్తుగ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు అక్కడి చేరుకుని వారి కుటుంబాన్ని ఓదార్చారు. బాల కిష్టయ్య పార్టీలో ఉండి సేవలు చేశారని వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగ ఉంటుందని తెలిపారు. అనంతరం అంత్య క్రియల నిమ్మిత్తం రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజి సర్పంచ్ శివకుమార్, భాస్కర్, నీలయ్య, నందు తదితరులు పాల్గొన్నారు.

యాచారంలో మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె

యాచారం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

జీవో నెంబర్ 8 ప్రకారం పెంచిన జీతాలను వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి. జగదీష్, జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య డిమాండ్ చేశారు. యాచారం మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయం ముందు మద్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మెను ప్రారంభించారు. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కొత్త మెనును సవరించాలని, మార్కెట్ ధర లకనుగుణంగా కోడిగుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, అవసరమైన వంట గ్యాస్ సబ్సిడీకి ఇవ్వాలని, ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలని, రెండు జతల కాటన్ యూనిఫామ్ ఇవ్వాలని, మద్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్ర లాంటి స్వచ్ఛంధ సంస్థలకు అప్పగించడం ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఎస్. చందునాయక్, మద్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ నాయకులు మల్లారి సువర్ణ, నరేందర్, పద్మ, అంశమ్మ, జగిని పాల్గొన్నారు.

ఘనంగా అమ్మవారితోట కాలనీలో వినాయక ఉత్సవాలు

ప్రత్యేక పూజలు నిర్వహించిన చిన్నారులు

యాచారం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో గల అమ్మ వారితోట కాలనీలో వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వినాయక ఉత్సవాల్లో భాగంగా గురువారం చిన్నారులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. నిమజ్జనం కార్యక్రమానికి ఏర్పాట్లు చేసి ఊరేగింపుగా గ్రామంలో ఆట పాటలతో గణనాధుడిని సాగనంపారు. గ్రామ వీధుల గుండా కోలాట బృందాలు, మహిళల చప్పట్లు, నృత్యాలు చేస్తూ గణేష్ శోభాయాత్ర చేపట్టారు.

విద్యుత్ షాక్‌తో వృద్ధుడికి గాయాలు

మేడ్చల్, సెప్టెంబర్ 28. ప్రభాతవార్త : ప్రమాదశాత్తు కరంట్ వైరు తెగి పడి వృద్ధుడికి షాక్ తగిలిన సంఘటన మేడ్చల్‌లో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం మేడ్చల్ పట్టణంలోని హౌజింగ్‌బోర్డు కాలనీలో గురువారం ఉదయం దినబందు (73) తన ఇంటి ముందు కూర్చున్నాడు. అదే సమయంలో విద్యుత్ వైరు తెగి అతని మీద పడింది. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు కర్రల సహయంతో వైరును తొలగించారు. కరంట్ షాక్ తగిలి గాయాలైన అతనిని వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించారు.

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన గోలి శ్రీనివాస్ రెడ్డిని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,జడ్పిటిసి ఉపుల వెంకటేష్ వారి ఆఫీసులో మర్యాదపూర్వకంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

మెగా డిఎస్సీని వెంటనే విడుదల చేయాలి

-డిఎస్సీ అభ్యర్థులకు స్వేరో స్టూడెంట్ అండ

-స్వేరో రాష్ట్ర స్టూడెంట్ యూనియన్ ప్రధాన కార్యాదర్శి ముదిగోండ వెంకట్

మొయినాబాద్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :

మెగా డిఎస్సీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రిలీజ్ చేయాలని స్వేరో స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి ముదిగోండ వెంకట్ అన్నారు. డిఎస్సి అభ్యర్థులకు స్వేరో స్టూడెంట్ అండగా ఉంటుదన్నారు. గురువారం ఆయన వార్త పత్రికతో మాట్లాడుతూ... గత 9 ఏళ్ళుగా తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయులను పూర్తిగా భర్తి చేయకుండా, పేద పిల్లల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదిలోనే నిర్మితమవుతుందని, కొఠారి కమిషన్ తెలియజేసింది, కాని పాలకులు విధ్యారంగాన్ని, అభివృద్ధి చేయకుండా, ఉచ్చిత పథకాలతో తెలంగాన నెం1 స్థానంలో ఉందని ప్రగల్భాలు పలుకడం తప్ప, విద్యార్థులకు, నిరుద్యోగులకు చేసిందేమిలేదన్నారు, దేశంలో తెలంగాణ రాష్ట్ర విద్యారంగంలో చివరి స్థానంలో ఉందని, ముఖ్యమంత్రి కేసిఆర్ విద్యారంగాన్ని అభివృద్ధి చేయకుండా తూట్లు పడుస్తున్నారు, అందుకే ఇటివలే విడుదలైన తెలంగాణ డి.ఎస్సి అతి తక్కువ పోస్టుల నోటిఫికేషన్ దానికి నిదర్శనమన్నారు, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల్లో 20వేలకు పైగా ఖాళీలున్నాయని పలు నివేదికలు తెలియజేయగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ స్వయంగా 13500 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అసెంబ్లి సాక్షీగా ఒప్పుకున్నారు, రాష్ట్ర వ్యాప్తంగా 5లక్షలకు పైగా టెట్ ఉతీర్నత సాధించిన అభ్యర్థులున్నారని, అంచనాలున్నాయి, ఎన్నో ఏళ్ళ నుండి నోటిఫికెషన్‌లు లేవు, వేసిన అరకోర నోటిఫికెషన్‌లైనా పూర్తిగా చేయకుండా, అతి తక్కువ పోస్టులతో ఎలా సర్దుబాటు చేస్తారన్నారు,

సమావేశంలో మాట్లాడుతున్న స్వేరో రాష్ట్ర స్టూడెంట్ యూనియన్ ప్రధాన కార్యాదర్శి ముదిగోండ వెంకట్

విద్యాశాఖమంత్రిని కలిసి మోర్రపెట్టుకున్నా, ఎలాంటి స్పందన లేకపోవడం బాదించిందన్నారు, కేసిఆర్ నిరకుష పాలన పేదలపైన మాత్రమే నని పేదలకు విద్య అందనియకుండా, ప్రభుత్వ బడులను మూసి వేయలని చూస్తున్నారని, కాని స్వేరో స్టూడెంట్ యూనియన్ చూస్తు ఉరుకోదన్నారు, రాష్ట్రంలోని జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ఉన్నటువంటి స్వేరో స్టూడెంట్ యూనియన్ నాయకులు, నడుము కట్టి, డిఎస్సి అభ్యర్థులకు మన పిల్లల బంగారు భవిష్యత్ కోసం ఉపాధ్యాయులను నియమించాలని, ప్రభుత్వం పై కథం తొక్కి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు, ప్రభుత్వం మెగా డిఎస్సి ప్రకటించేంత వరకు విధ్యార్థి లోకం మరో పోరాటానికి సిద్దం కావాలని రాష్ట్ర వ్యాప్తంగా పిలుపనిచ్చారు, డి.ఈ.డి, బి.ఈ.డి అభ్యర్థులకు న్యాయం చేయాలని లేదంటే స్వేరో స్టూడెంట్ యూనియన్ పోరాటానికి సిద్దంగా ఉందన్నారు, ఈ కార్యాక్రమంలో రంగారెడ్డి జిల్లా స్వేరో స్టూడెంట్ యూనియన్ నాయకులు తధితరులు పాల్గోన్నారు,

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల నిరవధిక సమ్మె

తలకొండపల్లి సెప్టెంబర్28,ప్రభాతవార్త :

జీవో నెంబర్ 8 ప్రకారం పెంచిన జీతాలను వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గుమ్మడి కురుమయ్య డిమాండ్ చేశారు.గురువారం తలకొండ పల్లి మండలంలో స్థానిక ఎంపిడివో కార్యాలయం ముందు మధ్యాహ్నం భోజన కార్మికులు నిరవధిక సమ్మెను ప్రారంభించారు.ఈ సమ్మెకు సిఐటీయు నాయకులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని పెరుగుతున్న నిత్యవసరాల ధరలకు అనుగుణంగా కొత్త మెనును సవరించాలని,మార్కెట్ ధరలకు అనుగుణంగా కోడిగుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని అవసరమైన వంట గ్యాస్ సబ్సిడికి ఇవ్వాలని ,ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలని రెండు జతల కాటన్ యూనిఫామ్‌లు ఇవ్వాలని,మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పడం ఆపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం మండల కార్యదర్శి రామాదేవి కార్మికులు ప్రేమలత, కమల

మ్మ,విజయ ,అంజమ్మ,పున్నమ్మ,జయమ్మ,పద్మమ్మ,అలివేల దేవకమ్మ,సరస్వతి మంజుల,అంజమ్మ,ప్రమీల బాలమణి,శంకర్ భాయ్, యాదమ్మ, వరలక్ష్మి, శ్యామ్,అంజమ్మ,సుమతమ్మ,వినోద మన్నెమ్మ,తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

పోచమ్మతండా-మైసమ్మ తండా బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

-పిట్టల దొరల మాటలకు మోసపోవద్దు

-అభవృద్ధికి పట్టం కట్టాలి

-అభవృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్,సెప్టెంబర్ 27ప్రభాతవార్త

కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తు ఆదర్శ నియోజకవర్గంగా తీర్చాదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పట ్నం నరేందర్‌రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని పోచమ్మతండా, అంగడిరైచూర్,కస్తూర్‌పల్లి తదితర గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంబించారు.ముందుగా మండల పరిధిలోని పోచమ్మతండా-మైసమ్మ తండా బీటీ రోడ్డు రూ.1.50లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.అనంతరం రూ.50లక్షల నిధులతో చేపట్టిన బ్రిడ్జీని ప్రారంబించారు.అనంతరం అంగడి రైచూర్ గ్రామంలో రూ.5లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ.2.70లక్షలతో చేపట్టనున్న ధర్మాపూర్-అంగడిరైచూర్ బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం మండల పరిధిలోని కస్తూర్‌పల్లి గ్రామంలో రూ.7లక్షలతో చేపట్టిన ప్రాధమిక పాఠశాల ప్రహరిగోడ నిర్మాణంతో పాటు రూ.20లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులు,క్రిమిటోరియంను ప్రారంబించారు.అలాగే రూ.20లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతు గత పాలకులు కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించడంతోనే వెనుకబాటుకు గురైంది ని,తాను ఎమ్మెల్యేగా నాలుగున్నర ఏళ్ళలో సీఎం కేసీఆర్,మంత్రి కేటీఆర్‌ల సహకారంతో పుష్కలంగా నిధులు మంజూరీతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.రాబోయే రెండు నెలల్లో ఎన్నికలు రాబోతున్న తరుణంలో కొంతమంది మాటలు చెబుతు పిట్టల దొరలు వస్తారని,వారి కల్లబొల్లి మాటలకు ప్రజలు మోసపోవద్దని ఎమ్మెల్యే అన్నారు.ఎవరికి ఎలాంటి సమస్య ఉన్నా ఒక్క ఫోన్ చేస్తే చాలు అక్కడ ఉంటానని ఎవ్వరు భయపెట్టినా భయపడవద్దని,చిత్తశుద్ధితో మీ ఓటును సద్వినియోగం చేసుకొని మళ్ళీ అభివృద్ధికి మద్దతు పలుకాలని అన్నారు.ఒవక్క సంక్షేమ పథకాలు మరోపక్క అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.గత పాలకులు తాండాలను పట్టించుకున్న పాపాన పోలేదని,కానీ నేడు సీఎం కేసీఆర్ తాండాలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తిస్తు మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు.కొడంగల్‌లో గతంలో ఏ నాయకుడు,ఏ ప్రభుత్వం కూడా తండాలను పట్టించుకోక పోవడంతో అస్తవ్యస్తంగా మార్చారని విమర్శించారు.నేడు మన తెలంగాణా రాష్ట్రం సాధించుకున్న అనంతరం సీఎం కేసీఆర్ నేతృత్వంలో తండాలను అద్భుతంగా తీర్చిదిద్దిన ఘనత మనదన్నారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హమీల ప్రకారం నేడు పోశమ్మ,మైసమ్మ తండాల బ్రిడ్జి నిర్మాణం,సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.కేవలం నాలుగున్నర ఏళ్ళలోనే ఎన్నో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను సొంతం చేసుకున్నామని,ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థను ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు తెలిపారు.కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,మండల పార్టీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి,సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి,శంకర్‌నాయక్,గోవిందు,సయ్యద్ అంజద్,దత్తు రెడ్డి,గోడల రాంరెడ్డి,ఆర్. బస్వరాజ్,నరేష్‌గౌడ్,బిచ్చిరెడ్డి,నీలినారాయణ,శ్రీనివాస్‌రెడ్డి,ధర్మాపూర్ నారాయణరెడ్డి,ఎంట్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సంఘం నాయకులు

కొందుర్గు, సెప్టెంబర్ 28, (ప్రభాతవార్త) :

దేశం కోసం ప్రాణాలు సైతం పణ్ణంగా పెట్టిన భగత్ సింగనను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని భగత్ సింగ్ యువజన సంఘం అద్యక్షుడు తంగళ్ళ పల్లి నవీన్ అన్నారు. గురువారం భగత్ సింగ్ జయంతి సందర్భంగా బస్టాండ్ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన త్యాగాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు పేరుమళ్ల చంద్రశేఖర్, హెల్త్ ఇండియా ఆర్గనైజర్ గుంటి నరేందర్, యువజన సంఘం నాయకులు వెంకటేష్, చిరంజీవి, బద్రీనాథ్,రాయికంటి మధు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన భాగ్యతండా వాసులు

దౌల్తాబాద్, సెప్టెంబరు 28 ప్రభాతవార్తః

దౌల్తాబాద్ మండల పరిధిలోని భాగ్యతండా వాసులు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. దాదాపు 300 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారిని కండువాలతో ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మరోమారు బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. అదే విధంగా ఎల్టీ తండా, కుమ్మరి కుంట తండాల, పోల్కంపల్లి, దేవరఘస్లాబాద్ గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన భాగ్యతండా వాసుల

సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమస్యలపై వినతి

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:

సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంఘం నాయకులు ఎమ్మెల్సీ -టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు కవితను కలిసి వినతిపత్రం అందజేశారు. కో లొపెస్సనర్ల అసోసియేషన్ అధ్యక్షులు కెఆరోస్.రెడ్డి, ప్రధానకార్యదర్శి మడిపెల్లి బాబురావు, ఆళవందాన్ వేణుమాధవ్, అధికారులు సంక్షమ సంఘం ప్రధాన కార్యదర్శి జెవి.దత్తాత్రేయులుల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవితను కలిసి రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ పెంపుదల, సంస్థ లాభాల వాటలో 10 శాతం విశ్రాంత ఉద్యోగులకు కూడా చెల్లించాలని. ఓఎన్‌జీసీ అమలు చేస్తున్న నగదు పథకం సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు కూడా వర్తింప జేయాలని కోరారు.

PROCLAMATION OF SALE U/O 21 RULE 66 OF C.P.C
IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT
AT : L.B. NAGAR
E.A. NO. 297 OF 2015
IN
O.S.. NO. 44 OF 2012

Between:
M/s Creamline Dairy Products Ltd D.No.6-3-1238/B/21, Asif Avenure, Raj Bhavan Road, Hyderabad-82
...Decree Holder

And
PloaSanjeeva Reddy S/o Chandra Reddy Manyaguda Village, Polkampalli, Ibrahimpatnam, R.R.Dist
...Judgment Debtor

PROCLAMATION OF SALE OF IMMOVEABLE PROPETY

Whereas in the above mentioned E.P. the below mentioned property is brought for sale to realize the decretal amount of Rs.1,28,085/-. The General Public are informed that Public auction will be held on 12-10-2023 at Ranga Reddy District Court, L.B. Nagar at 10.30 A.M. on wards. Therefore, the persons who are interested in purchasing the E.P. Schedule Property, in Court Auction, they can attend and participate in the bid which will be open to one and all as per rule.

Schedule of Property

29 Guntas of land in Sy.No.45/A/3 in Rayasiguda Village, Ibrahimpatnam Mandal, Ranga Reddy Dist and **bounded by: East:** Land of Gangireddy Sathireddy S/o Ram Reddy, **West:** Land of Gedala Raja Reddy S/o Dharma Reddy, **South:** Land of Gedala Muthyam Reddy S/o Narasimha Reddy, **North:** Land of Yalama Divya W/o Viswanatha Reddy.

// By the Order of Court //
Sri. C. VISHWANATH
Advocate
H.No.17-1-391/2/77, Subramanyam Nagar, Saidabad, Hyderabad-59
M : 09848777817
E-Mail : vishu.c2005@gmail.com

జైజై గణేష జయములివ్వు గణేషా

-వినాయకుడి లడ్డులను దక్కించుకున్న ప్రజాప్రతినిధులు,భక్తులు

మాజీ ఎంపిపి రాజునాయక్ దంపతులను సన్మానిస్తున్న యూత్ సభ్యులు

స్వామి వారి లడ్డును స్వీకరిస్తున్న దృశ్యం

వినాయకుడి లడ్డును దక్కించుకున్న సర్పంచ్ గుర్రం పద్మావతి అనంతరెడ్డి,గుర్రం విక్రం రెడ్డి

యాచారం మండలంలో...

యాచారం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త : యాచారం మండల పరిధిలోని నందివనపర్తి ఆవాస గ్రామమైన బొల్లిగుట్ట తండాలో బంజారా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడి లడ్డూ వేలం పాటలో యాచారం మండలం మాజీ ఎంపిపి వర్యావత్ రాజునాయక్ నవ రాత్రుల పూజలందుకున్న లడ్డూను వేలం పాటలో కైవసం చేసుకున్నారు. అనంతరం వినాయకుడి ఆశీస్సులతో తండా వాసులు, గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూడెల్ల గోవర్ధన్ రెడ్డి, గౌర శేఖర్, మండలి గోపాల్, తండా వాసులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గొల్లగూడెంలో ...

మండల పరిధిలోని తాడిపర్తి గ్రామపంచాయితీ పరిధిలోని గొల్లగూడెంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుని వద్ద నవరాత్రి పూజలు పురస్కరించుకుని నిమజ్జనానికి సిద్దమైన సందర్భంలో లడ్డూ వేలం పాట నిర్వహించారు. గ్రామానికి చెందిన ముప్పిడి చిరంజీవి స్వామి వారి లడ్డూను రూ. 80 వేలకు కైవసం చేసుకున్నారు. అదే విధంగా మరో లడ్డూను దొడ్డి పాండు రూ. 18 వేలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నందిగామ మండలంలో...

నందిగామ సెప్టెంబర్28,ప్రభాతవార్త : గణేష్ నవరాత్రి వేడుకల్లో భాగంగా గత తొమ్మిది రోజులుగా దూప దీప నైవైద్యాలతో అత్యంత భక్తిశ్రద్ధల మధ్య పూజలందుకున్న గణనాథుని గురువారం ఆనందోత్సవాల మధ్య నిమజ్జనం చేశారు.నందిగామ మండలం తాటిగడ్డ తండాలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని లడ్డు వేలం పాట అట్టహాసంగా కొనసాగింది.నువ్వా నేనా రీతిలో కొనసాగిన వేలం పాటలో మూడవ వార్డు సభ్యుడు జెట్టావత్ శ్రీనివాస్ నాయక్ రూ.2లక్షల 5వేలు పలికి లడ్డును కైవాసం చేసుకున్నాడు.అంతకుముందు అన్నదానం,పూజా కార్యక్రమాలు నిర్వహించారు.చిరు జల్లుల మధ్య లడ్డు దక్కించుకున్న శ్రీనివాస్ కుటుంబ సభ్యులను బాజా భజంత్రీల మధ్య ఆట పాటతో ఊరేగించారు.ఈ వేడుకల్లో సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్,రాందాస్ నాయక్,ఆనంద్ నాయక్,తుల్చా,జెట్టావత్ విజయ్ నాయక్,సోమ్లా నాయక్,సురేందర్ నాయక్,జెట్టావత్ లక్ష్మణ్ నాయక్,బిచ్చా నాయక్,తౌర్యా నాయక్,పరుశరాం,వినోద్ నాయక్,ఈట ,కారొబార్ శ్రీనివాస్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,పాల్గొన్నారు.

శంషాబాద్ మండలంలో..

శంషాబాద్ సెప్టెంబర్28,ప్రభాతవార్త : వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శంషాబాద్ మండలంలోని చిన్న గోల్కొండ గ్రామపంచాయతీ పరిధిలోనే శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద నవరాత్రులు పూజలు అందుకున్న వినాయకుడి లడ్డును వేలం పాటలో రెండు లక్షల 50వేల రూపాయలను చిన్న గోల్కొండ సర్పంచ్ గుర్రం పద్మావతి అనంతరెడ్డి,గుర్రం విక్రం రెడ్డి సొంతం చేసుకున్నారు.గ్రామంలో అత్యంత వైభవంగా జరిగిన పూజ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు చేశారు.ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.లంభోదరున్ని వాహనంలో కూర్చోబెట్టి వీధుల్లో ఊరేగింపు చేసిన అనంతరం స్థానికంగా ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు.పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు గణనాథుని కీర్తిస్తూ భక్తి గీతాలు ఆలపించారు.లడ్డును ఖరీదు చేయడం ఆ భగవంతుడు తమకు ఇచ్చిన గొప్ప వరంగా భావిస్తున్నట్లు పద్మావతి అనంతరెడ్డి విక్రం రెడ్డి తెలిపారు.

తలకొండపల్లి మండలంలో

తలకొండపల్లి సెప్టెంబర్28,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వివిధ బోజ్జ గణపయ్య నిమజ్జన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీనివాస్ యాదవ్‌ను కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ నూకం శేఖర్, గట్టుఇప్పలపల్లి సర్పంచ్ వెంకటయ్య,వీరన్నపల్లి సర్పంచ్ లింగం గౌడ్,బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్,మధు యాదవ్,కోటేశ్వర్,శ్రీరాములు,బాల రాజు, పోతుగంటి మహేష్,నాయులు,తదితరులు పాల్గొన్నారు.

కొత్తూర్ మున్సిపాలిటీలో...

కొత్తూర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త : కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని రైల్వేస్టేషన్ రోడ్డులో ఆల్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మంగళవారం రాత్రి దీపారాధన చేశారు. ఈకార్యక్రమంలో యూత్ సభ్యులు మాట్లాడుతూ.... ఆల్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంల

అపరిశుభ్రతతో అవస్థలు పడుతున్నాము

బర్రెల కొటంతో కోరవడిన పారిశుధ్యం

మర్పల్లి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :

పారిశుధ్యం కోసం అధికారులకు ఎన్నిసార్లు వివరించిన్న పటించుకోడం లేదని మర్పల్లి గ్రామానికి చెందిన వడ్ల నరసి హస్యామి ఆవేదన వ్యక్తం చేశారు.తమ ఇంటి ముందు పక్కింటి వారు బర్రెల కొటం బేశారని దానితో వాటి మలమూత్రలు తమ ఇంటి ముందు వాకిటిలో పారుతున్నాయని ఎన్ని సార్లు వారికి తెలిపిన పట్టించుకోవడం లేదని మలమూత్రలు తొక్కుతునే ఇంట్లోకి పొవలసి వస్తుందని దానితో ఈగలు దోమలు పెరిగి పోయి తమ కుటుంబ సభ్యులు పిల్లలు రోగాల బారిన పడుతు న్నారని తెలిపారు ఈపరిస్థితి నుండి రక్షించి పారిశుభ్రంగా ఉండే విదంగా చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్‌కు ఎంపిడీఒకు చివ రికి జిల్లా కలెక్టర్‌కు కుడా పిర్యాదు చేశానని కాని ఎవ్వరు పటించు కోవడం లేదని తన ఆవేదన వ్యక్తం చేశారు అధికారులు గ్రామ సెక్రెటరీ తమసమస్యను పరిష్కరించాలని ఆయన కోరుతున్నారు.

కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

చౌడాపూర్ సెప్టెంబర్28,ప్రభాతవార్త :

మండల పరిధిలోని భజ్య నాయక్ తండాకి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త విస్లావత్ లక్ష్మణ్ అనారోగ్యంతో మరణించిన వార్త తెలుసుకొని పరిగి మాజీ ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షుడు రామ్మోహ న్ రెడ్డి తను అందుబాటులో లేకపోవడంతో స్థానిక నాయకులచే వారి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందిం చి ,కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వినాయకుని నిమజ్జనం

వేలంపాటలో లడ్డును దక్కించున్న భక్తుడు.

పరిగి,సెప్టెంబర్28,ప్రభాతవార్త ఃి

పరిగి మండల వ్యాప్తంగా 11రోజులు వినాయకుడికి ప్రత్యేక పూజలు భజన కార్యక్రమాలు నిర్వహించిన భక్తులు గురువారం ఆటపాటలు,భక్తిశ్రద్ధలతో ఉరేగింపుగా వినాయకుడి నిమర్జన కార్యక్రమం నిర్వహించారు.మండల పరిధిలోని బర్కత్‌పల్లి గ్రామంలో నర్సిములు అనే వ్యక్తి 110 కిలోలతో ప్రత్యేకంగా లడ్డును తయారు చేయించారు.11రోజుల పాటు పూజలు నిర్వ హించిన అనంతరం గ్రామప్రజలు గురువారం వేలం పాటలో నిర్వహించారు.ఈ వేలం పాటలో ఆదే గ్రామానికి చెందిన పి వెంకటయ్య 41వేల రూపాయాలకు వేలంపాటలో లడ్డును దక్కించుకోవడం జరిగిందని గ్రామప్రజలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో గ్రామప్రజలు,యువకులు,మహిళలు పాల్గోన్నారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళి

మేడ్చల్‌లో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

మేడ్చల్, సెప్టెంబర్ 28. ప్రభాతవార్త ఃి

భగత్ సింగ్ జయంతి సందర్భంగా మేడ్చల్‌లో బిజెపి నాయకు లు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. పట్టణంలో నిర్వయించిన ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు జగన్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి సంపత్ యాద వ్, నాయకులు ప్రేందాస్, రాఘవరెడ్డి, మహేష్, నాగేష్, హరి ప్రసాద్ గౌడ్, యాదగిరి, సాయి, అంజనేయులు, శంకర్ స్వా మి, బాబు గౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ..పళ్లు, బ్రెడ్, మిఠాయి పంపిణీ

ఆసుపత్రిలో రోగులకు పళ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న అబ్దుల్‌ఖయ్యూమ్

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, మండలంలో గురువారం ముస్లిం సోదరులు మిలాద్‌ఉన్‌నబీ వేడుకలను ఘనంగా జరుపుకున్నా రు. మహ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా ఘట్‌కేసర్ పట్ట ణంలో రహదారిపై భారీ ఎత్తున జెండాలను ఏర్పాటు చేసి ర్యాలీ నిర్వహించారు. సామాజిక కార్యకర్త మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూమ్ ఆధ్వర్యంలో బస్‌టెర్మినల్, జామియా మస్జీదు కూడలిలో ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. మిలాద్ ఉన్‌నబీ వేడుకలకు సహకరించి బందోబస్తు కల్పించిన ఎస్‌ఐ అశోక్‌ను శాలువాతో ఖయ్యూం సన్మానించి కృతజ్ఞతలు తెలియ జేశారు. అనంతరం ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రిలోని పలు వార్డులో రోగులకు పళ్లు, బ్రెడ్‌ప్యాకెట్లు పంపిణీ చేశారు. జామి యా మస్జీద్ అధ్యక్షులు అబ్దుల్‌అజీజ్, ఫారూఖ్, రహమాన్ లను సన్మానించి మిలాద్‌నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్య క్రమంలో అబ్దుల్‌ఆయాబ్, మహ మ్మద్ అబ్దుల్‌అజీమ్, మహ్మద్ రఫీయుద్దిన్ రియాజ్, అబ్దుల్‌సమీమాసూంబాబా, రెహమాన్, నోమాన్, ఆర్మాన్ తదితరులు పాల్గొన్నారు.

గీతామందిర్ గణపతికి పూజలు..అన్నదానం

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లోని గీతామందిర్‌లో ప్రతిష్టించిన శ్రీవిఘ్నేశ్వర స్వామికి గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగ య్యయాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. గణేశ్ నవరాత్రి ఉత్స వాలలో భాగంగా కాలనీకి చెందిన మన్నె సత్తిరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్ దంతులు పూజలు చేసిన అనంతనం అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతియేటా గీతామంది ర్‌లో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు భక్తి, శ్రద్దలతో నిర్వహిస్తూ అ న్నప్రసాద వితరణ చేయిస్తున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమం లో ఆలయ నిర్వహకులు వెంకట్‌రెడ్డి, ఆత్మారాం, నాయకులు సార మురళీగౌడ్, శ్రీనివాస్‌యాదవ్, భక్తులు పాల్గొన్నారు.

గీతామందిర్‌లో గణనాథునికి పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

విమర్శించడం కాదు.. కేఎల్‌ఆర్‌ను టచ్ చేసి చూడు

- కాంగ్రెస్ పార్టీని, నాయకులను విమర్శించే హక్కు లేదు
- ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిపై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఫైర్
- కారు గుర్తుపై గెలిచి కాంగ్రెస్‌ను విమర్శించంటూ సవాల్

తాండూరు, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :

కేఎల్‌ఆర్‌ను విమర్శించడం కాదు.. టచ్ చేసి చూడు నీకు తెలుస్తుంది అంటూ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, పెద్దెముల్ జెడ్పిటీసీ ధారాసింగ్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిపై ఘాటైన విమర్శలు చేశారు. కేఎల్‌ఆర్ అంటేనే నీకు తడుస్తుందంటూ... అందుకే పదే పదే కేఎల్‌ఆర్ పేరును పలువరిస్తున్నారని ఎద్దేవా చేశారు. బుధవారం తాండూరులో జరిగిని బీఆర్ఎస్ బహిరంగ సభలో రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు, మహేందర్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డిల సమక్షంలోనే ఎమ్మెల్యే రోహి త్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీపై, కాంగ్రెస్ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గురువారం తాండూరు పట్టణంలోనికాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, సీనియర్ నాయకులు ఉత్తంచంద్, మాజీ వైస్ చైర్మన్ అలీం, పట్టన అధ్యక్షులు హబీబ్, వివిధ మండలాల అధ్యక్షులు, పార్టీ నా యకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ బహిరంగ సభలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మేడ్చెల్ మాజీ ఎమ్మెల్యే కేఎల్ ఆర్‌పై విమర్శలు చేయడాన్ని తప్పుబట్టారు. కేఎల్ఆర్‌ను చేవెళ్ల నుంచి మేడ్చెల్ కు... మేడ్చెల్ నుండి తాండూరుకు తరిమికొట్టారని.. ఇప్పుడు తాండూరు నుండి తరిమి కొడతామని విమర్శించిన ఎమ్మెల్యే నీకు దమ్ము ధైర్యం ఉంటే ఆ వ్యక్తిని

సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్.

ఒక్క సారి టచ్ చేసి చూడు అంటూ సవాల్ విసిరారు.. నువ్వు ఎక్కడ అన్నం తింటావో అక్కడ కన్నం వేసే సిద్దాంతం నీదంటూ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని ఘాటు గా విమర్శించారు. గత 40 ఏళ్లగా తాండూరులో ఎవరు చేయని అభివృద్దిని చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని... నాలుగేళ్ల పాలనలో తాండూరును ఏం అభివృద్ది చేశారో చూపించాలంటూ సవాల్ చేశారు. అటూ మహేందర్‌రెడ్డి, ఇటూ రోహిత్‌రెడ్డి తాండూరు ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

ఇన్ని రోజులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్న మంత్రి, ఎమ్మెల్యే ఇప్పుడు కాళ్లు మొక్కడం, స్వీట్లు తినిపించుకోవడం నీచాతినీచమన్నారు. మీ నాటకాలను తాండూరు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ నాన్ లోక ల్.. మేడ్చెల్ నుండి తాండూరుకు వస్తున్నాడంటూ.. నేనే లోకల్ అంటూ.. వివర్శిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి నువ్వు లోకల్ అనే పదానికి అర్థం తెలుసా.. నువ్వ తాండూరులో పుట్టావా.. తాండూరులో చదువుకున్నావా.. నువ్వు లోకల్ ఎలా అవుతావంటూ ప్రశ్నించారు. అన్నం పెట్టిన కాంగ్రెస్ పార్టీని విర్శించడం సిగ్గు చేటని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు రాత్రి పగలు కష్టపడి కాంగ్రెస్ గుర్తుపై గెలిపిస్తే నువ్వు నమ్ముకున్న కార్యకర్తలను, ప్రజలను, యువత ను మోసం చేశావని మండి పడ్డారు. కాంగ్రెస్ గుర్తుపై గెలిచి కాంగ్రెస్‌ను విమర్శిం చడం సబబుకాదని అన్నారు. కారు గుర్తుపై గెలిచి కాంగ్రెస్‌ను విమర్శించి చూపిం చంటూ సవాల్ చేశారు. మరో మూడు నెలల్లో మమ్మల్ని తాండూరు ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు తాండూరు నుండి తరిమికొడతారంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిద మండలాల పార్టీ అధ్యక్షులు నాగప్ప, గోపాల్, నర్సి రెడ్డి, నర్సింలు గౌడ్, నాయకులు ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

శంషాబాద్ సెప్టెంబర్28,ప్రభాతవార్త :

శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని చిన్న గొల్లపల్లి వడ్డెర కాలనీకి వెళ్లే రోడ్డును ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆ కాలనీ వాసులు డిమాండ్ చేశారు.వడ్డెర కాలనీకి చెందిన డిఎల్ స్వామి,యాదయ్య,జంగయ్య, శివ కుమార్ ప్రవీణ్,సంపంగి శివ,శ్రావణ్ తదితరులు గురువారం పత్రిక విలేకరులతో మాట్ల డుతూ...1986 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తమ పూర్వీకులకు ఇక్కడ భూములను కేటాయించి కాలనీ నిర్మించా రని తెలిపారు.వెట్టిచాకిరి నుండి విముక్తి పొందిన కార్మికులకు పునరావాసం కల్పిం చడం కోసం ఎన్టీ రామారావు 22 కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం చేపట్టి తమకు అప్పగించారని తెలిపారు.ప్రతి కుటుంబంలోని ఇద్దరు వ్యక్తులకు ఒక్కొక్కరికి 17 గంటల చొప్పున భూమిని కూడా అందజేశారని వారు తెలిపారు.వెట్టిచాకిరి నుండి విముక్తి పొందిన వారికి జీవనోపాధి కల్పించడం కోసం ఈ భూములను కేటాయిం చడంతో పాటు వారికి నివాసయోగ్యమైన ఇళ్లను నిర్మించి ఇచ్చారని వివరించా రు.కాగా ఎయిర్‌పోర్టు నిర్మాణంలో భాగంగా గతంలో ఉన్న రోడ్డు కొంత భాగం ఎయిర్‌పోర్టు లోనికి వెళ్లిపోయిందని తెలిపారు.దీనితో రాకపోకలకు దూరంగా మారడంతో కొంతకాలం తాము అక్కడ నివాసం ఉండలేదని అన్నారు.దీనిని అలు సుగా తీసుకొని కొందరు రైతులు ఆ రోడ్డుపై వ్యవసాయం చేయడం మొదలు పెట్టారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తాము ఇప్పుడు తమ ఇళ్లను మరమ్మతులు

చేసుకొని మళ్లీ రోడ్డు పూర్తిగా కబ్జా చేశారని తెలిపారు.గొల్లపల్లి గ్రామస్తుల సహకారంతో ఇటీవల తాము రోడ్డును తిరిగి పునర్నిర్మాణం చేసుకొగా పక్కనే ఉన్న కొందరు మరికొందరు ,ప్రకాష్ రెడ్డి,రాంప్రసాద్.మురళీ అనే వ్యక్తులు రోడ్డు కు అడ్డంగా గ్రానైట్ రాళ్లను పాతారని తెలిపారు.దాదాపు 40 సంవత్సరాల నుం డి తాము తిరుగుతున్న రోడ్డును కబ్జా చేసి తమపై దౌర్జన్యానికి దిగుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు,టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాస్‌లను కోరారు.

మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎ బ్లాక్ అధ్యక్షుడిగా వేణుగోపాల్‌రెడ్డి

మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎ బ్లాక్ అధ్యక్షులుగా జి.వేణుగోపాల్‌రెడ్డి నియామకంతో ఆయనను పలువురు కాంగ్రెస్ నాయకులు సన్మానించిన దృశ్యం

- వచ్చే ఎన్నికల్లో మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం
- ఎవరికి టికెట్ దక్కినా సమన్వయంతో కలిసి పనిచేస్తాం : వేణుగోపాల్‌రెడ్డి

శామీర్‌పేట, సెప్టెంబరు 28, ప్రభాతవార్త

మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎ.బ్లాక్ అధ్యక్షులుగా జి.వేణుగోపాల్‌రెడ్డి (తుర్కపల్లి) నియమితులయ్యారు. టిపిసిసి కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శిగ జి.వేణుగోపాల్‌రెడ్డి ప్రస్తుతం కొనసాగుతూ మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎ.బ్లాక్ అధ్యక్షులుగా నియమితులయ్యారు. గురువారం ఈ సందర్భంగ శామీర్‌పేట మండల కేంద్రంలో పలువురు కాంగ్రెస్ నాయకులు ఎ.బ్లాక్ అధ్యక్షులుగా నియమితులైన జి.వేణుగోపాల్‌రెడ్డిని సన్మానించి అభినందించారు. ఈ సందర్భగ శామీర్‌పేటలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎ.బ్లాక్ నూతన అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎ.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగ నియమించిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి దన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. తాను అధ్యక్షులుగ నియమితులు కావటానికి సహకరించిన టిపిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఉద్దెమర్రి నర్సింహ్మారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా డిసిసి అధ్యక్షులు నందికంటి శ్రీధర్‌కు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్లు తోటకూర వజ్రేశ్‌యాదవ్ (జంగయ్య యాదవ్)కు, సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డికి, మండలాల, మున్సిపాల్టీల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండలాల,మున్సిపాల్టీల నాయకులకు దన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఎ.బ్లాక్ అధ్యక్షులుగ నియమించటం తనకు పార్టీ బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధిష్టానం మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరికి ఇచ్చినా అందరం కలిసి సమన్వయంతో ఉండి కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేస్తామని అన్నారు. ఈ సారి మేడ్చల్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి 50వేల మెజార్టీతో గెలుపొందటం కాంగ్రెస్ జెండా ఎరగటం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని, ప్రజ లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని, ప్రజల్లో మంచి స్పందన ఉందని, పార్టీ నాయకులు,కార్యకర్తలు అందరం సమిష్టి కృషితో కాంగ్రెస్ ను గెలిపించటానికి కృషి చేస్తామని జి.వేణుగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. అందరికి అందుబాటులో ఉంటానని, ఎన్నికల వరకు పార్టీ కార్యక్రమాలను అందరి సహకారంతో ముందుకు తీసుకువెళ్లటం జరుగుతుందని .ఇ.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్ గౌడ్, మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, మేడ్చల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రమణారెడ్డి, జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షులు ఎం.శ్రీకాంత్, మూడుచింతలపల్లి మండల వైస్‌ఎంపిపి మంద శ్రీనివాస్‌రెడ్డి, మజీద్‌పూర్ మాజీ సర్పంచు ఎ.మల్లేశ్, శామీర్‌పేట మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఊరడి వెంకటేశ, శామీర్‌పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ నాయకులు ఎం.మహేందర్‌యాదవ్, మేడి మల్లేశ్, రాంచందర్‌యాదవ్, గజ్వెల్ రాజయ్య, భరత్, శ్రీకాంత్, కరుణాకర్‌రెడ్డి, షేక్ అహ్మద్, వైద్యనాథ్, యాదగిరి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పాలమూరు మహాసభను విజయవంతం చేద్దాం : అందె బాబయ్య

కొందుర్గు, సెప్టెంబర్ 28, (ప్రభాతవార్త) :

అక్టోబర్ 1వ తేదిన భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పాల్గొంటున్న పాలమూ రు మహాసభను అందరం కలిసికట్టుగా కృషి చేసి విజయవంతం చేద్దామని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యయలు అందెబాబయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ నాయకులుఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత 9 సంవత్సరాలుగా బీజేపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. ప్రపంచములోనే భారతదేశానికి గుర్తింపు తెచ్చిన ఘనత ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి దక్కిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులతోనే గ్రామ పంచాయతీలు ఎంతో అభివృద్ధి చెందయన్నారు. పీఎం సడక్ యోజన పథకం ద్వారా ఎన్నో గ్రామాలకు రోడ్లు నిర్మించటం జరిగిందన్నారు. వ్యవసాయ రంగానికి అవసరమయ్యే పర్టిలైజర్ బస్తాలపై సబ్సిడీ ఇస్తున్న ఘనత బీజేపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఎకరాకు 10 వేలు రైతు బంధు ఇచ్చి గొప్పలు చెప్పుకుంటుందని ఆరోపించారు. వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీ ఎత్తివేసిన ఘనత కేసీఆర్ సర్కారుకే దక్కింద న్నారు. ప్రధాన మంత్రి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ ఉపాధితో పాటు అన్నిరం గాల్లో చేపట్టిన పనులను, పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలను చైతన్యపర్చి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అందెబాబయ్య, తదితరులు

మహాసభకు అధిక సంఖ్యలో వచ్చేటట్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, నాయకులు బోయ శంకర్, పటేల్ ప్రభులింగం, చెక్కల శ్రీను, పేరుమళ్ల యాదయ్య, మోడ్సు కిరణ్, మంగళి యాదయ్య, వినోద్, శ్రీకాంత్, సీలం శ్రీనివాస్, హరీష్, శ్రీకాంత్, శేఖర్, బోయ వీరయ్య, పాల్గొన్నారు.

అయ్యో...పాపం

-ఎరక్కపోయి...ఇరక్కుపోయింది
-బొబొ గొంతు మూగబోయింది

ప్లాస్టిక్ డబ్బాతో అటు ఇటు తిరుగుతూ కాపాడమని భంద విముక్తి కోసం వెడుకుంటున్నట్లున్న దృశ్యం

నందిగామ సెప్టెంబర్28,ప్రభాతవార్త :

పాపం ఆ కుక్కకి పెద్ద ఆపదోచ్చింది.కళ్ల ముందు ఆహారం ఉన్న తినలేని పరిస్థితి.కనీసం దాహం తీర్చుకుదామన్న తాగ లేని దుస్థితి ఎవరైన మానవతా మూర్తులు నాకు ప్రాణ బిక్ష పెడితే ఆజన్మాంతం వారి రుణం తీర్చుకుంటుంటి భగవంతుడా నాలాంటి బాధ ఏ జవికి రాకూడదని తలుస్తూ ఇటు అటు తిరుగుతూ ప్రాణాలతో చెలగాట మాడుతున్న ఈ కన్ని వేశం నందిగామ మండలం చాకలిధని గుట్ట తండా గ్రామపంచాయతీ పరిసరాల్లో అగుపించింది.పాపం దప్పిక తీర్చుకనేందుకు ప్లాస్టిక్ డబ్బాలో తల పెట్టిన పాపానికి ప్రాణం మీదికి వచ్చింది

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

షాబాద్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు కావలి చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండలంలోని సీతారాం పూర్, చందన్‌వెల్లి పారిశ్రామికవాడలో నూతనంగా కంపెనీల ఏర్పాటుకు మంత్రి కేటీఆర్ వస్తున్నందున కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. అదేవిధంగా సీఐటీయూ నాయకులు దేవేందర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లను ముందస్తు అరెస్టులు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....మంత్రి కేటీఆర్ ఎక్కడ పర్యటించిన అక్కడ ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం సర్వసాధారణమైందన్నారు. ఇలాంటి అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గౌరీశ్వర్, ఖుద్దుస్, జంగయ్య, శ్రీనివాస్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు

గణనాథునికి పూజలు చేసిన ఎమ్మెల్యే ఈటల రాజేందర్

గణేశ్ ఉత్సవాలను పురస్కరించుకుని వినాయకునికి పూజలు చేసిన ఎమ్మెల్యే ఈటల రాజేందర్,పాల్గొన్న బిజెపి జిల్లా కార్యవర్గసభ్యులు ఎం.అశోక్, పార్టీ నాయకురాలు లాల్‌గడిమలక్‌పేట్ మాజీ సర్పంచు ఎం.రోజారాణిఅశోక్,పలువురు నాయకులు

శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి) సెప్టెంబరు 28, ప్రభాతవార్త

శ్రీగణేశ్ ఉత్సవాల సందర్భంగ ఏర్పాటు చేసిన వినాయకుని మండపాన్ని బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వాహణ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సందర్శిం చి పూజలు చేశారు. మేడ్చల్ జిల్లా పరిధిలో బిజెపి నాయకులు, వినాయక ఉత్సవాల నిర్వాహకులు, భక్తులు ఏర్పాటు చేసిన వినాయకుని మండపాన్ని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సందర్శించి పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలను సంతోషంగ ఉంచాలని వినాయకున్ని కోరుకుం టున్నట్లు పేర్కొన్నారు. వినాయక ఉత్సవాలను భక్తిపారవశ్యంతో ప్రతి ఏటా జరుపుకోవటం జరుగుతుందని, గణనాథుడు విజయాలను చేకూరుస్తారని ఎమ్మె ల్యే ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి కార్యవర్గసభ్యులు ఎం.అశోక్, లాల్‌గడిమలక్‌పేట్ మాజీ సర్పంచు ఎం. రోజారాణిఅశోక్, బిజెపి,బిజెవైఎం, మహిళా మోర్చ నాయకులు మన్నెం శ్రీని వాస్, సి.మాణిక్‌రెడ్డి, కె.అజయ్‌రెడ్డి,సుజాత, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు ఎంపిపి, నేతల నివాళి

ఘట్‌కేసర్‌లో భగత్‌సింగ్‌కు నివాళులు అరి ్పస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:

స్వాతంత్ర పోరాటంలో భగత్‌సింగ్ పోరాడి 23 ఏళ్ల వయస్సులోనే బ్రిటీషర్ల చేతిలో ఉరితీయబడ్డారని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేస ర్‌లోని బిజెపి కార్యాలయంలో గురువారం సా ్వతం త్రసమర యోధుడు స్వర్గీయ భగత్‌సింగ్ 116వ జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి రాష్ట్ర కార్య వర్గసభ్యులు-ఎంపిపి సుదర్శన్‌రెడ్డితో పాటు బిజెపి నాయకులు భగత్‌సింగ్ చిత్ర పటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించి ఆయన పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వార్డుసభ్యులు బెలే సురేశ్, నాయకులు అశోక్, బసవరాజుగౌడ్, వీరారెడ్డి, అనిల్‌గౌడ్, మచ్చేందర్‌రెడ్డి, ప్రవీ ణ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలతో మహిళల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయవచ్చు

చిన్నారి కళాకారులను అభినందిస్తున్న కౌన్సిలర్

కొత్తూర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :

సాంస్కృతిక కార్యక్రమాలు హిందూ ధర్మం గొప్పతనాన్ని తెలియచేస్తామని కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్ అన్నారు. గురువారం కొత్తూర పురపాలిక భవాని నగర్ కాలనీలో 6వ వార్డులో ఆదర్శయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ వీరమో ని దేవేందర్‌ముదిరాజ్ పాల్గొని, వినాయకుడికి ప్